01ATP27F_01ATP27F.qxd 27-11-2023 PM 11:10 Page 1


# అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 28 నవంబర్ 2023 పేజీలు : 04


- నారాయణపురం రైతులకు లో వోల్టేజ్ సమస్య తీర్చిన రాష్ట్ర ప్రభుత్వం
- రైతును రాజుగా చూడాలన్నదే సీఎం జగన్ ఆకాంక్ష
- వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం
- అభివృద్ధి, సంక్షేమంలో అగ్రగామిగా రాష్ట్రం
- అన్నదాతకు వెన్ను దన్నుగా ఆర్‌బికెలు
- వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌తో ప్రజలకు ఆరోగ్య భరోసా
- మేలు చేస్తున్న సీఎం జగన్‌ను మళ్లీ దీవించండి
- మంత్రి ఉషాశ్రీ చరణ్, ఉరవకొండ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర్‌రెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

## రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ పలు ప్రభుత్వ నూతన కార్యాలయాల భవనాలు ప్రారంభోత్సవం

గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



నూతన విద్యుత్ సబ్ స్టేషన్‌ప్రారంభిస్తున్న దృశ్యం

వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌ని ప్రారంబించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న దృశ్యం

**కూడేరు, నవంబర్ 27 ప్రభాతవార్త**

కూడేరు మండలం పి.నారాయణపురం పలు నూతన భవనాలను విద్యుత్ సబ్ స్టేషన్, ఎంపిపి నారాయణరెడ్డి, సర్పంచు హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం, ఆర్బికె, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ నూతన భవనాలను మంత్రి ఉషాశ్రీచరణ, ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర్‌రెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతును రాజుగా చూడాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని, ఇందుకోసం వేల కోట్ల రూపాయలు వ్యవసాయ ఆధారిత రంగాలకు ఖర్చు చేస్తున్నారన్నారు. సోమవారం కూడేరు మ ండలం పి.నారాయణపురం గ్రామంలో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్, గ్రామ సచివాలయం, ఆర్‌బికె, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ నూతన భవనాలను ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర్‌రెడ్డి, జడ్పి చైర్‌పర్సన్ గిరిజమ్మతో కలిసి మంత్రి ప్రారంభించారు. అదే విధంగా వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందించిన వివరాలు తెలిపే డిస్ప్లే బో ర్డును ఆవిష్కరించారు. అంతకు ముందు ఎంపిపి నారాయణరెడ్డి, జడ్పిటిసి అశ్విని, పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామచంద్రారెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ తోపు దుర్తి రామాంజినేయులు, గ్రామ సర్పంచు హనుమంతరెడ్డి వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ నిర్మలమ్మ, జెసిఎస్ కన్వీనర్ దేవేంద్ర, సింగిల్ విండో చైర్మన్ గంగాధర్, నాయకులు తుప్పటి హరిష్, వైస్ ఎంపిపి సుబ్బమ్మ, కరుట్లపల్లి సర్పంచు ఓబులమ్మ, ఎ ంపిటిసి పద్మావతి, నీలకంఠరెడ్డి, రాముచంద్ర, చంద్రశేఖర్, తోపుదుర్తి రామాంజి, కుమ్మర రామ్మోహన్, మంజునాథరెడ్డి, నాగిరెడ్డి, గోవిందరెడ్డి, మాధవరెడ్డి, నారాయణరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రామాంజినేయులు, ఎర్రిస్వామిరెడ్డి, హరినాథ్‌రెడ్డి, మండల సర ంపచులు ఖమ్మం చిన్న రంగారెడ్డి, ముద్దలాపురం సర్పంచు ధనుంజయ, ఇప్పేరు ఓబులేసు, కరుట్లపల్లి ఓబులమ్మ, గుంటూరు వివిధ గ్రామల సర్పంచులు ఎంపిటిసిలు, ఇప్పేరు రమేష్, మండల కోఆప్షన్ నెంబర్ సర్దార్‌వలి, ప్రజా ప్రతినిధులు, మండల వ్యాప్తంగా వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 27 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఒ గాయత్రిదేవి, ఆర్డీఒ గ్రంధి శ్రీనివాస్, డిప్యూటి కలెక్టర్లు సుధారాణి, ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి 308 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీల పరిష్కారంపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యతగా పరిష్కారం చూపించాలన్నారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం వుండరాదన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా రీ ఓపెన్ కాకుండా అర్జీలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై వుందన్నారు. అర్జీల పరిష్కారంపై నిత్యం మానిటర్ చేయాలన్నారు. పెండింగ్ వున్న అర్జీలను గడువులోపు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అశోక్‌కుమా ర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయశాఖాధికారి ఉమామహేశ్వరమ్మ, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజ్, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, మెప్మా పిడి విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇషాన్‌బాష, డిటిడబ్ల్యుఒ అన్నాదొర, కలెక్టరేట్ ఏఒ శ్రీధర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు బాలాజీ, పుణ్యవతి, ఈశ్వరయ్యశెట్టి, వికలాంగుల సంక్షేమశాఖ ఎడి రసూల్, స్పందన తహశీల్దార్ మారుతి, డిఎల్‌డిఒ ఓబులమ్మ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రిలో సామాజిక సాధికారిత బస్సుయాత్ర గ్రాండ్ సక్సెస్

- బస్సుయాత్రలో జనమే జనం
- సభలో జె.సి సోదరులపై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

అనంతపురం, నవంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని జె.సి సోదరుల అడ్డాగా వరుసగా ఎన్నో ఏళ్లు గెలిచి గుర్తింపు తెచ్చుకున్న తాడిపత్రి స్థానంలో గత ఎన్నికల్లో వైసిపి తరుపున కేతిరెడ్డి పెద్దారెడ్డి గెలిచి చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. అనంతపురం జిల్లా తాడిపత్రి శాసనసభ నియోజవర్గం కేంద్రంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నేతృత్వంలో సోమవారం సాయంత్రం జరిగిన సామాజిక సాధికారిత బస్సు యాత్రకు జనం పోటెత్తారు. నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వేల సంఖ్యలో తరలివచ్చారు. జన సమీకరణలో వైసిపి నాయకులు సక్సెస్ అయ్యారు. సభలో నేతల ప్రసంగాలకు మంచి స్పందన లభించింది. బస్సు యాత్రకు ఎక్కువ జనం హాజరు కావడం నుండి స్పందన రావడంతో వైసిపి శ్రేణులకు జోష్ నింపినట్లు అయింది. బస్సు యా త్రలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆలమూరు నాగేశ్వరరావు, ఉషాశ్రీచరణ్, అనంతపురం, హిందూపురం, బాపట్ల ఎంపిలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, నందిగామ సురేష్, అనంతపురం, రాయదుర్గం, పెనుకొండ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, శంకర్‌నారాయణ, వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసిం హయ్య, రాష్ట్ర పాఠశాల విద్య సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి, వైనార్టీ కార్పోరేషన్ చైర్మన్ నదీమ్, రాష్ట్ర రజక అభివృద్ధి సంస్థ చైర్మన్ చాకలి రంగన్న, జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మన్ పామిడి వీరాంజనేయులు, యాదవ కార్పోరేషన్ చైర్మన్ హరీష్‌యాదవ్, కర్నూల్ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, తదితరులు హాజర య్యారు. తాడిపత్రిలో కూరగాయలమార్కెట్ సమీపంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతి రావుపూలే విగ్రహాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. వైసిపి కార్యాలయం వద్ద నుండి సామాజిక బస్సు యాత్ర ప్రారంభమైంది. ఎమ్మెల్యే పెద్దారెడ్డి కుమారులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డిలు పాదయాత్రలో దాదాపు 2 వేల మంది కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన బస్సు యాత్ర సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి ముఖ్యఅతిథులందరూ బస్సులో బయలుదేరి సిద్దిబాష దర్గా వద్దకు వచ్చిన వెంటనే ఎమ్మెల్యే పెద్దారెడ్డి, కర్నూల్ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ దర్గాలోకి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అక్కడ గజమాల వేసి ముఖ్యఅతిథులను సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పలువురు నేతలు సామాజిక సాధికారిత గురించి, ఎస్‌సి, ఎస్‌సి, బిసి, మైనార్టీలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలును వివరించారు. అయితే తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రత్యేకంగా తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిపై నిప్పులు చెరగడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే పెద్దారెడ్డి ప్రసంగాన్ని ఆయన మాటల్లో చూద్దాం..

**జె.సి సోదరులను గెలిపిస్తే దొంగతనాలు దోపిడీలు చేయిస్తారు - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి :** ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సమయంలో చైర్మన్ స్థానాన్ని సంవత్సరానికి ఒకరిని కేటాయిస్తానని జె.సి ప్రభాకర్‌రెడ్డి ప్రకటించి హామిని తుంగలో తొక్కారన్నారు. ఎన్నికల సమయంలో యాక్టింగ్ చేసుకుంటూ సేవ్ తాడిపత్రి అని కన్నీరు కారుస్తూ ప్రజల వద్దకు వెళ్లి వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన టిడిపి నాయకులందరిని తీసుకుని ఒకచోట సమావేశపరిచి తాము పార్టీ మారమని ముస్లింలచే ఖురాన్, క్రైస్తవులచే బైబిల్, హిందువులచే భగవద్గీతపై ప్రమాణం చేయించి మున్సిపల్‌చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారన్నారు. మీరు ఎవరైనా చైర్మన్ అయితే ఎమ్మెల్యే భయపెట్టి పదవి నుండి దించేస్తారని కౌన్సిలర్లకు చెప్పి తానే మున్సిపల్‌చైర్మన్‌గా కొనసాగుతున్నారన్నారు. 22 మున్సిపల్‌షాపుల రూములు తన బినామీల పేర్లతో మున్సిపాలిటీ నుండి అద్దెకు తీసుకున్నారని వచ్చిన డబ్బులతో జీవితం సాగిస్తున్నారు. 22 షాపులకు తిరిగి టెండర్ పిలిచాలని డిమాండ్ చేశారు. తన 35 ఏళ్ల రాజకీయ జీవితంలో తన అనుచరులచే తన కుటుంబానికి కిరాణ సరుకులు తెప్పించుకుంటూ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. ఎప్పుడు చూసినా కక్షలు కార్పణ్యాలతో వారి జీవితమంతా కొనసాగిందన్నారు. తాడిపత్రిలో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలంటే జె.సి ప్రభాకర్‌రెడ్డి కోర్టులకు వెళ్లి స్టేలు తీసుకుని వచ్చి ఆపేస్తున్నారన్నారు. ట్రాఫిక్ పోలీసుస్టేషన్ నిర్మాణం, ప్రభుత్వ కళాశాల వద్ద మైదానానికి ప్రహరీగోడ నిర్మాణం స్టే తీసుకొచ్చి నిలిపేశారన్నారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడుతూ వుంటే కాంట్రాక్టర్లను బెదిరించడం పనులు చేయకుండా అడ్డుకోవడం జె.సి ప్రభాకర్‌రెడ్డి నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు. జె.సి ప్రభాకర్‌రెడ్డి పాల్పడుతున్న బెదిరింపులకు అధికారంలో వుండి నిరసనలు చేస్తున్నామన్నారు. జె.సి సోదరులను గెలిపిస్తే దోపిడీ దొంగతనాలు చేయిస్తారన్నారు. తాడిపత్రిలో ఆంజనేయస్వామి మాన్యంలో దాదాపు 750 మంది ఎస్‌సి, ఎస్‌టిలకు ఇంటి పట్టాలు మంజూరు చేస్తే కోర్టుకు వెళ్లి నిలుపుదల చేయించారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు.

తాడిపత్రిలో సామాజిక సాధికారిత బస్సుయాత్రలో పాల్గొన్న రాష్ట్ర, జిల్లా నేతలు

బస్సుయాత్రకు భారీగా హాజరైన జనం

## టౌన్ బ్యాంకు లైసెన్సు రద్దు కోరుతూ ఆర్బీఐకు ప్రతిపాదన..!

- తీర్మాణం ఆమోదానికి ససేమిరా అన్న డిపాజిట్‌దారులు -పాలకవర్గ బాధ్యులు, డిపాజిటర్ల మధ్య తీవ్ర వాగ్వాదం
- 30న డిపాజిటర్లు అందరితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు -బ్యాంక్ మూతపడబోతోందని ముందే చెప్పిన 'వార్త'

టౌన్ బ్యాంకులో డిపాజిటర్లతో జరిగిన సమావేశం , పాలకవర్గ బాధ్యులను నిలదీస్తున్న డిపాజిటర్లు

**ఉరవకొండ, నవంబర్ 27 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని దాదాపు 90 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కల్గిన కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు త్వరలోనే మూతపడబోతోందని 'వార్త' చెప్పిందే నిజం అవుతోంది. ఈ మేరకు బ్యాంకు లైసెన్సును రద్దు చేసి సెక్యూరిటీ డిపాజిట్లను వెనక్కు ఇవ్వాలని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)ను కోరుతూ బ్యాంకు పాలకవర్గం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ క్రమంలోనే సోమవారం సాయంత్రం బ్యాంకులో డిపాజిటర్లతో అత్యవసర సమావేశం జరుగగా పాలకవర్గ నిర్ణయాన్ని డిపాజిటర్లు ముక్తకంఠంతో వ్యతిరేకించారు. ఒకసారి బ్యాంకులైసెన్సు రద్దు అయితే మాకు రావాల్సిన డిపాజిట్ సొమ్ముకు ఎవరు బాధ్యత తీసుకుంటారని ముందు మాడిపాజిట్లు మాకుఇచ్చి బ్యాంకును నడుపుకుంటారో లేక మూసేసుకుంటారో మీ ఇష్టమంటూ పాలకవర్గ బాధ్యులకు స్పష్టంచేశారు.వివరాల్లోకి వెళితే... పీకల్లోతు కష్టనష్టాల్లో కూరుకుపోయిన టౌన్ బ్యాంకు మనుగడ ప్రశ్నార్థకంగా మారిన క్రమంలో షేర్ క్యాపిటల్ 1.2 కోట్ల రూపాయలు వసూళు చేసుకోవడానికి పాలకవర్గానికి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా విధించిన 3 నెలల గడువు ఈనెల 24తో ముగియనుండటంతో షేర్ క్యాపిటల్ వసూళు సాధ్యం కాదన్న నిర్ణయానికి వచ్చిన బ్యాంకు అధ్యక్షులు సాదు కుళ్లాయిస్వామి ఈనెల 7వ తేదీన తన పదవికు రాజీనామా చేయడం, ఇదివరకే ఐదుగురు డైరెక్టర్లు గిద్దలూరి వెంకటేష్, సాదు వెంకట స్వామి, మీనుగ ఎర్రిస్వామి, పెద్దకోట్ల శ్రీనివాసులు, అనేగొంది ప్రవీణ్‌కుమార్ రాజీనామాచేసి వుండగాముల్లా షేక్ ఇంతియాజ్‌బాషాపై అనర్హత వేటు వేసిన విషయం తెలిసిందే. అయితే ఆర్బీఐ షేర్ క్యాపిటల్ వసూళ్లకు మరో 3 నెలలు ఫిబ్రవరి వరకు గడువు పొడ గించిన క్రమంలో ప్రస్తుతంబ్యాంకుపాలకవర్గంలోవున్న ఉపాధ్యక్షులు చంగల మహేష్‌తోపాటు డైరెక్టర్లు కణేకల్లు ఖాజా మైనుద్దీన్, గాజుల నాగరాజు, పెద్దకోట్ల రమేష్‌లు జిల్లా సహకార అధికారులతో చర్చించి బ్యాంకు లైసెన్సు రద్దు చేసుకొనైనా 560మంది డిపాజిటర్లకు 4.2కోట్ల రూపాయలమొత్తం సెటిల్‌చేయాలని నిర్ణయానికి వచ్చారు.

**రసాభాసగా బ్యాంకు అత్యవసర సమావేశం:** టౌన్ బ్యాంకు లైసెన్సు రద్దు చేసి సెక్యూరిటీ డిపాజిట్లు వెనక్కు తెచ్చుకునేలా ప్రతిపాదనలు సిద్ధం చేసిన బ్యాంకు పాలకవర్గం తీర్మాణంలో డిపాజిటర్లతో సంతకాలు సేకరించాలన్న ఉద్దేశంతో సోమవారం మధ్యాన్నం బ్యాంకులో అందుబాటులోవున్న డిపాజిటర్లతో నిర్ణయించిన అత్యవసర సమావేశం రసాభాసగా మారింది. ఈ సమావేశానికి బ్యాంకు ఉపాధ్యక్షులు చంగల మహేష్, లీగల్ అడ్వైజర్ సందీప్, డైరెక్టర్లు కణేకల్లు ఖాజా మైనుద్దీన్, పెద్దకోట్ల రమేష్‌లు హాజరై బ్యాంకు నిర్ణయాన్ని డిపాజిటర్లకు వివరించి తీర్మాణంలో సంతకాలు చేయాలని కోరారు. దీంతో డిపాజిటర్లు పాలకవర్గ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. మాకు ఇవ్వాల్సిన డిపాజిట్లు మాకు చెల్లించిన తరువాతే బ్యాంకును మూసేసుకోవాలని అప్పటివరకు సంతకాలు చేసే ప్రసక్తే లేదన్నారు. ఈక్రమంలోనే బ్యాంకు డైరెక్టర్ కణేకల్లు ఖాజా మైనుద్దీన్, డిపాజిటర్లకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. మీరు సంతకాలు చేయకపోతే మేము పదవులకు రాజీనామా చేసి వెళ్లిపోతామని మీరు ఏంచేసుకుంటారో చేసుకోండని మైనుద్దీన్ చెప్పడంతో డిపాజిటర్లు కోపోద్రిక్తులయ్యారు. మీరు రాజీనామా చేసినా వదలమని అవసరమైతే మీ ఇళ్లను ముట్టడిస్తామని స్పష్టం చేశారు. మీరు ఎలాంటి బాధ్యత తీసుకోనపుడు ఎందుకు ఎన్నికయ్యారని, బ్యాంకుకు నష్టాలు రావడానికి కారణమైన వారిపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. దీంతో సమావేశంలో వాదనలు, వాగ్వివాదాలు, నిలదీతలు కొనసాగాయి. ఈ క్రమంలోనే ఈనెల 30వ తేదీన మొత్తం డిపాజిటర్లందరితో గాంధీ బజార్‌లోని బ్యాంకు సొంత భవనంలో సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ సమావేశంలో తగిన నిర్ణయం తీసుకునేలా తీర్మానించారు.

ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు
మూతబడక తప్పదా..?!
-10 రోజుల క్రితం అధ్యక్షుడు సాదు కుళ్లాయిస్వామి రాజీనామా -ఈనెల 24తో ముగియనున్న డిపాజిట్ల సేకరణకు ఆర్బీఐ విధించిన గడువు -ఇప్పటికే ఐదుగురు డైరెక్టర్ల రాజీనామా చేయగా ఒకరిపై అనర్హత వేటు -పాలక మండలి రద్దు అయితే బ్యాంకు నిర్వహణ ప్రశ్నార్థకమే

అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

## అర్జీదారుల సమస్యలు వేగవంతంగా పరిష్కరించండి

### - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా,నవంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన స్పందన కార్యక్రమం ద్వారా అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లానలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో 187అర్జీలను జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, సిపిఓ విజయ్‌కుమార్, గ్రామ, వార్డు సచివాలయ కో ఆర్డినేటర్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రధాన్యత భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని, గడపగడపకు మన ప్రభుత్వం పనుల్లో వచ్చే గురువారం నాటికి పురోగతి తీసుకురావాలని సూచించారు. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ యాప్‌ను ప్రతి ఒక్కరూ ఇన్‌స్టాల్ చేసుకోవాలని, ఇంకా జిల్లాలో రెండు లక్షల మంది ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉందన్నారు.

**నేటి నుండి ఎలక్టోరల్ అబ్జర్వర్‌మురళీధర్ పర్యటన**

మంగళవారం నెఉండి ఎన్నికలకు సంబంధించిన రోల్ అబ్జర్వర్ మురళీధర్ జిల్లాకు రానున్నారని, ఎన్నికలకు సంబంధించిన నియోజకవర్గ సహాయ ఎన్నికల అధికారులు, డిప్యూటీ తహశీల్దార్లు, రేపటిరోజు మధ్యాహ్నం 03:00 గంటలకు స్పందన హాలులో పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల రాజకీయ ప్రతినిధులు హాజరవుతారని, వారికి ఎలాంటి సందేహాలు ఉన్నా ఆ సమయంలో చర్చించడం జరుగుతుందన్నారు.

## యువగళం పాదయాత్ర పున:ప్రారంభం

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త

సంఘీభావం తెలుపుతున్న మాదినేని ఉమా మహేశ్వరనాయుడు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర పున: ప్రారంభమైంది. అంబేద్కర్ కోన సీమజిల్లా, రాజోలు నియోజకవర్గం, పొడలాడ వద్ద ఆగిన యాత్ర అదే స్థలం నుంచి సోమవారం ప్రారంభమైంది. ఈ యాత్రకు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు సంఘీభావం తెలిపారు.

## అస్తవ్యస్తంగా ప్రజా పంపిణీ తూతూ మంత్రంగా అధికారుల పర్యవేక్షణ

- ప్రజలకు పంపిణీ స్లిప్పులను అందించని యండియం
- ప్రజలకు గోధుమపిండి పంపిణీ చేయకున్నా చేసినట్టు చూపుతున్న వైనం -స్టాక్‌పాయింట్‌లో డీలర్‌లకు తక్కువ స్టాక్ ఇస్తున్నారన్న డీలర్‌లు

బ్రహ్మసముద్రం నవంబర్ 27 ప్రభాతవార్త,

డీలర్ల సమావేశంలో మాట్లాడుతన్న సియస్‌డీటి

మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం సీయస్‌డీటి డీలర్ల సమావేశం నిర్వహించారు. సమావేవంలో సీయస్‌డీటి అభీబభాను మాట్లాడుతూ ప్రజాపంపిణీలో అవకతవకలు జరగకుండా పంపిణీ చేయాలని డీలర్‌లకు సూచించారు.అన ంతరం డీలర్‌లు మాట్లాడుతూ స్టాక్‌పాయింట్‌లో మాకురావాల్సిన స్టాక్‌కన్నా తక్కువ ఇస్తున్నారని తెలిపారు.ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని అన్నారు.ఇదిలా వుండగా మండల వ్యాప్తంగా నవంబర్ సంభందించిన ప్రజా పంపిణీలో అక్రమాలు జరిగినట్టు వాపోతున్నారు మండల వ్యాప్తంగా గోదుమపిండి ప్రతిషాప్‌కు 75 శాతం మాత్రమే స్టాక్ ఇవ్వడంతో కొందరు డీలర్‌లు గోధుమపిండి పంపిణీ చేయకుండా చేసినట్టు చూపుతున్నారన్న విమర్శలు ప్రజలనుండి వినిపిస్తున్నాయి దీనికి తోడు యండియం వ్యాన్‌లో పంపిణీ సమయంలో ప్రజలకు వారుతీసుకొన్న సరుకుల వివరాలతో కూడిన స్లిప్‌లను ప్రజలకు ఇవ్వకుండా పంపిణీ చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కిరాణాషాప్‌లలో ప్రజాపంపిణీ సరుకుల దర్శనం ఇస్తున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.పర్యావేక్షించాల్సిన అధికారులు అడపాదడప మండలంలో కనపడుతున్నారు.ఇప్పటికైనా ప్రజాపంపిణీలో అవకతవకలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకొంటారా వేచిపూడాలి.

## అధికారులు మారినా పేర్లుమార్చరా....?

బ్రహ్మసముద్రం నవంబర్ 27 ప్రభాతవార్త,

అధికారుల పేర్లు మార్చని బోర్డు దృశ్యం

మండల తహశీల్దార్ కార్యాలయం సమాచారహక్కు బోర్డులో అధికారుల పేర్లుమార్చని అధికారులు ఇక్కడపని చేసిన తహశీల్దార్ బాలకిషన్ బదిలీపై అనంతపురంకు బధిలీపై వెళ్ళినా పేరుమార్చని అధికారులు కళ్యాణదుర్గం ఆర్‌డీఓగా పనిచేసి బదిలీపై వెళ్ళిన నిశాత్‌రెడ్డి పేరును మార్చని అధికారులు ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా వేచిచూడాలి.

## బాలికల జూనియర్ కళాశాలలో ఎయిడ్స్‌పై అవగాహన ...

రాయదుర్గం, నవంబర్ 27 ప్రభాతవార్త:

అవగాహన కల్పిస్తున్న దృశ్యం...

పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో ఎయిడ్స్ వారోత్సవాల సందర్భంగా సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి మరియు డిఏపిసియూ అనంతరం వారి ఆదేశాల మేరకు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్ సొసైటి స్వచ్ఛంద సంస్థ మరియు ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటిసి విభాగం వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వర్ పాల్గొని అవగాహన కల్పించారు. హెచ్ఐవి పరీక్షలు ఎక్కడ నిర్వహిస్తారు, హెచ్ఐవి వ్యాధిగ్రస్థులకు ఏఆర్‌టి ముందులు ఎక్కడ దొరుకుతాయి, హెచ్ఐవి సోకిన గర్భవతి నుంచి బిడ్డకు రాకుండా మందులు ఉపయోగించి రక్షించ్చివచ్చు, ఐసిటిసి కౌన్సిలర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ గురించి తెలలియజేస్తూ హెచ్ఐవి కేవలం 4 విధముల మాత్రమే సంక్రమిస్తుందన్నారు. కలుషిత(హెచ్ఐవి)ఉన్న రక్తం ఒకరి నుండి వేరొకరికి ఇవ్వడం ద్వారా, సురక్షతం కానీ లైంగిక సంబంధాల ద్వారా, కలుషిత సూదులు సిరంజీల ద్వారా, హెచ్ఐవి ఉన్న తల్లి దండ్రుల ద్వారా పిల్లలకు వస్తుందన్నారు. మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్ సొసైటి ప్రాజెక్టు మేనేజర్ అశోక్ మాట్లాడుతూ హెచ్ఐవి సోకకుండా వుండటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి ఎన్‌కౌంటర్లో ఖచ్చితంగా కరెక్టుగా కండోమ్ వాడాలి, పరిరక్షించిన రక్తాన్నే ఎక్కించుకోవాలి, కొత్త సూదులు, సిరంజిలను వాడాలి, హెచ్ఐవి కల్గిన తల్లి నుండి బిడ్డకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంకా అనేక విషయాలను ప్రాజెక్టు మేనేజర్ విద్యారత్నులకు వివరించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజీ లెక్చరర్ ప్రభాకర్, మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్ సొసైటి సిబ్బంది సుధా, ఇందిరమ్మ, ఉషారాణి, సత్యమ్మ, ఉషా తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కువ వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి... ఏఐఎస్ఎఫ్

రాయదుర్గం, నవంబర్ 27 ప్రభాతవార్త:

10వ తరగతి పరీక్ష ఫీజు ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు కంటే ఎక్కువ వసూలఉ చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పి.ఆంజినేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎంఈఓ-2 వెంకట రమేష్‌కి స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఆయన వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గంలో నిత్యం కరువు కాటకాలకు నిలయంగా ఉన్న రాయదుర్గం నియోజకవర్గంలో ఫీజుల దోపిడినే కాకుండా కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు పరీక్ష ఫీజులో కూడా విద్యార్థుల నుండి దోపిడి చేయడం భాధాకరమన్నారు. పదవ తరగతి పరీక్ష ఫీజు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు రూ.125 కానీ రాయదుర్గం పట్టణంలో కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యులు పదవ తరగతి పరీక్ష ఫీజును ఒక విద్యార్థితో రూ.800 నుండి రూ.1000రూపాయలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. విద్యాశాఖ ఆఫీసులకే పరిమితమైన విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం మొదటిలోనే విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి వేలాది రూపాయలు వసూలు చేయడమే కాకుండా ఇప్పుడు పరీక్ష ఫీజులో కూడా ప్రభుత్వం నిర్ణయించిన దూనికంటే మూడు రేట్లు ఎక్కువ వసూలు చేయడానికి తప్పుపట్టారు. తక్షణమే ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు కంటే మూడు రేట్లు ఎక్కువ వసూలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోని వాటిని సీజ్ చేయాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య తరుపున డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎఐఓ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున విద్యార్థులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శశి, మాన్తేష్, నవనీత్‌రెడ్డి, యోగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ వారసత్వ సంపదను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనదే

- జిల్లా సంయుక్త కలెక్టర్ చేతన్
- సంగీత విభావరిని ప్రారంభించిన జెసి

లేపాక్షి, నవంబర్ 27 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న జెసి చేతన్

భారతీయ సంస్కృతి సంపదను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ చేతన్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం నంది విగ్రహం ప్రాంగణంలో శాస్త్రీయ సంగీత విభావరిని జెసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ భారతదేశం ప్రాచీన కాలం నుండి సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయమన్నారు. భారతదేశ వారసత్వ సంపదను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనదేనన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వారసత్వ సంపత గొప్పతనాన్ని తెలియపరిచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల శాస్త్రీయ సంగీతాన్ని ప్రజలకు పరిచయం చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రఖ్యాత కళాకారులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి సంగీత కళాశాలలోని విద్యార్థులకు ఈ కార్యక్రమంలో ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రాంతీయ వంటలు, స్థానిక హస్తకళలు, చేనేతవస్త్ర ప్రదర్శనలు కూడా మన సంస్కృతి సాంప్రదాయాలను ఇనుమడింపచేస్తాయని పేర్కొన్నారు. కార్తీకపౌర్ణమి పురస్కరించుకుని రాష్ట్ర రాజధాని విజయవాడలోని కృష్ణవేణి సంగీత నీరాజనం సాంప్రదాయ సంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కృష్ణవేణి సంగీత నీరాజనం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సంగీత నాటక అకాడమీ సహకారంతో భారత ప్రభుత్వ మంత్రిత్వశాఖ, సాంస్కృతికశాఖ సంయుక్తంగా డిసెంబర్ 10వతేదీ నుండి 12వతేదీ వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా పూర్వ వేదికగా నవంబర్ 27వతేదీన రాష్ట్ర వ్యాప్తంగా కర్నూల్, బొబ్బిలి, రాజమహేంద్రవరం, లేపాక్షి, మౌవ్వ, నెల్లూరు పట్టణాల్లో శాస్త్రీయ సంగీత కార్య క్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి నంది విగ్రహం ప్రాంగణంలో కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమం జరిగింది. బెంగుళూరుకు చెందిన వినయ్‌శర్మ, వైభవ రమణి, ప్రశాంత్, గోపి శ్రావణులు కర్ణాటక సంగీతంలో భాగంగా త్యాగరాజ కీర్తనలు ఆలపించారు. అదేవిధంగా ప్రకృతి కార్యక్రమంలో భాగంగా విదుషిని, కొత్తపల్లి వందన కచేరి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర టూరిజం మినిస్ట్రీ ఆఫ్ ఇండియా చంద్రనాయక్, కరూ ్నల్ మ్యూజిక్ కళాశాల ప్రిన్సిపాల్ మునికుమార్, ఎఎస్ఐ బాలకృష్ణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ సంగీతాన్ని ఆలపిస్తున్న దృశ్యం

## దర్గాహోన్నూరులో బాబుష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటి...

బొమ్మనహాళ్, నవంబర్ 27 ప్రభాతవార్త:

బ్రోచర్లను అందిస్తున్న తెదేపా నాయకులు..

మండల పరిధిలోని దర్గాహోన్నూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు తెదేపా నాయకులు బాబుష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ సర్పంచ్ కేశప్ప మాట్లాడుతూ త్వరలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరబోతోందని ఆయన తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో ప్రతి ఇంటికి రూ.15వేలు, చదువుకొనే పిల్లలకు అందిస్తారని, ఆడబిడ్డ నిధి క్రింద 18సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1500 త్వరలో అందిస్తాడని, రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీని అభ్యధిక మెజార్టితో గెలిపించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ బృతి రూ.3వేలు అందిస్తున్నట్లు అలాగే ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నటఉ్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ముక్కన్న, సర్మస్‌వలీ, నాగరాజు, లాలుస్వామి, రాజప్ప, విఎల్ రామాంజినేయులు, హేమంత్‌కుమార్, వసంతకుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు...

రాయదుర్గం, నవంబర్ 27 ప్రభాతవార్త:

కార్తీక పౌర్ణమి పూజలు నిర్వహిస్తున్న మహిళలు.. ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారు...

పట్టణంలోని భక్తమార్కండేయస్వామి దేవాలయంలో సోమవారం కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కేధారేశ్వరిగౌరి వ్రతం, శ్రీ దేవరకొండ ఏఆర్‌స్వామి దంపతుల ఆద్వర్యంలో వ్రతాన్ని ముత్తైదువులు నిర్వహించారు. వాయినాలు ఇవ్వడంతో పాటు సాయంకాలం ఆరు గంటలకు కార్తీక దీపోత్సవాన్ని చక్కెర బొమ్మలతో ముత్తైదువులు హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆర్వశివప్ప, ప్రధాన కార్యదర్శి చెంచుల నాగప్ప, ధర్మకర్త పలివేరి ముకుంద, వైస్ ప్రెసిడెంట్లు శ్రీరాములు, సిద్దప్ప, సోమ పాండు, పొబ్బతి హనుమంత, పెనుగొండ వెంకటేష్, సహాయ ట్రెజరర్ రమణ, ప్రచార కార్యదర్శి భేమనపల్లి గురురాఘవేంద్ర ప్రసాద్, ఉప ధర్మకర్త ఏరి ప్రసాద్, యూత్ కమిటి సభ్యులు యూత్ కమిటి ప్రెసిడెంట్ భీంపల్లి మహేష్, కార్యదర్శి వర్గా రాము, వైస్ ప్రిసెంట్ పెనుగొండ రఘు, ట్రెజరర్ సోమా తిప్పేస్వామి, మహిళా కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన గజగౌరీదేవి ఉత్సవాలు...

బొమ్మనహాళ్, నవంబర్ 27 ప్రభాతవార్త:

మండలంలో ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించే గజగౌరీ దేవి ఉత్సవాలు సోమవారం అత్యంత వైభవంగా ప్రారంభమైయ్యాయి. కార్తీక మాసంలో మూడు రోజుల పాటు గజగౌరీదేవి ఉత్సవాలను మండల ప్రజలు జరుపుకుంటారు. సోమవారం గజగౌరీదేవి విగ్రహాలను దేవాలయాల్లో ప్రతిష్టించి ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలు మండలంలో ఉన్న ఉంతకల్లు, ఉద్దేహాళ్, బొమ్మనహాళ్, కృష్ణాపురం, శ్రీధరఘట్ట, నేమకల్లు, దేవగిరి తదితర గ్రామాల్లో గజగౌరీదేవి విగ్రహాలను ఆయా శివాలయాల్లో ప్రతిష్టించి పూజలు జరుపుకుంటారు. గజగౌరీ దేవి మూడు రోజుల పూజలులో తెల్లవారుజామున ఊరేగింపుగా వెళ్లి వేదావతి హగరినదిలో గంగను తీసుకువచ్చి గంగాజలంతో అభిషేకం చేసి అమ్మవారికి ప్రత్యేక పుష్పలంకరణ, కుంకుమార్చన, మహామంగళహారతి వంటి పూజలు చేస్తారు. నేడు మంగళవారం సాయంకాలం గజగౌరి దేవికి చక్కర హారుతులను మహిళలు అందిస్తారు.

## గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన మండల పరిషత్ అధికారి

బెలుగుప్ప, నవంబర్ 27 ప్రభాతవార్త

హాజరు పట్టికను పరిశీలిస్తున్న మండల పరిషత్ అధికారి

మండలపరిధిలో అంకంపల్లి గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా మండల పరిషత్ అధికారి రామచంద్రప్ప తనిఖీ చేశారు. ఈసందర్భంగా హాజరు పట్టికను, ఆడదాం ఆంధ్ర, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీకి సంబంధించిన యాప్స్ లాగిన్స్‌ను సచివాలయ సిబ్బందికి సలహాలు, సూచనలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బండి గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర

శెట్టూరు, నవంబర్ 27 ప్రభాతవార్త

వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ఐదు కల్లు గ్రామ పంచాయితీ, శెట్టూరు గ్రామంలో సోమవారం వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ఆయుష్మాన్‌భారత్ కార్డుల పంపిణీ, ఉజ్వల పథకం, పీఎం కిసాన్, కెసిసి కార్డులు పంపిణీ, పిఎం ఆవాస్ యోజన, ఇతర కేంద్ర పథకాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచు విరుపాక్షిగౌడ్, ఎంపిటిసి నాగవేణి, ఊరలకుమార్, ఎ ఎపిడిఓ, ఎంఈఓ, సిడిపిఓ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ఎపిఎం వెలగు, ఎపిఓ, అగ్రికల్చర్ ఏఓ, సివిల్ సప్లై డిటి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ, హౌసింగ్ ఎఇ, శెట్టూరు నాయకులు దేవరాజు, బోగినంజుండప్ప, సచివాలయం సిబ్బంది, వాలెంటీర్లు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితునికి విరాళం

శెట్టూరు, నవంబర్ 27 ప్రభాతవార్త

క్యాన్సర్ బాధితునికి విరాళం ఇచ్చిన దాత

మండలంలోని లక్ష్మంపల్లి గ్రామవాసి ఎం.రఘువీర్, కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో ఒక పారిశ్రామిక వేత్త దగ్గర పని చేస్తూ తనకొచ్చే సంపాదనలో కొంత భాగానిన ఇతరుల కోసం సహాయం చేస్తూ ఎంతో గొప్ప వ్యక్తిగా మనసున్న వ్యక్తిగా నిలుస్తున్నాడు. ఇతనికి తన కుటుంబ సభ్యులు కూడా ఎప్పుడూ తనని ప్రోత్సహిస్తూనే ఉన్నారు. ఇంతకు మునుపు తను జన్మించిన గ్రామానికి ఏదైనా చేయాలని ఊరిలో నిర్మితమయ్యే ఊరి గ్రామదేవత దేవాలయానికి రూ.50వేలు విరాళంగా ప్రకటించింది. కాక ఊరిలో యువకులు ఎప్పుడైనా ఆటల పోటీలు నిర్వహిస్తే ఆ పోటీలకు అయ్యే ఖర్చును కూడా తనే భరిస్తూ వస్తున్నాడు. తన స్నేహితుల ద్వారా కదిరి నియోజకవర్గ రాజశేఖర్‌రెడ్డి అతని కుమారునికి బ్లడ్ క్యాన్సర్ వ్యాధి సోకిందని తెలుసుకొని ఇప్పటి వరకు తన దగ్గర ఉన్న డబ్బంతా వెచ్చించి తన కుమారునికి వైద్య పరీక్షలు నిర్వహించాడు. ఇక మునుపు అతని దగ్గర వైద్య పరీక్షలు నిర్వహించేందుకు డబ్బులు లేకపోవడంతోతనకు తెలిసిన మిత్రుల ద్వారా రఘువీర్‌కు విషయాన్ని చేరవేశారు. వెంటనే స్పందించిన రఘువీర్ ఆ బాలునికి అయ్యే ఖర్చు అంతా తను భరిస్తానని హామీ ఇచ్చి వెళ్లి వైద్య పరీక్షలు చేసుకోవాల్సిందిగా సూచించి ఆర్థిక సహాయం అందించి వారిని పంపించడం జరిగింది. తనకి సహాయం చేసినటువంటి రఘువీర్ కుటుంబీకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి

కుందుర్పి, నవంబర్ 27 ప్రభాతవార్త

బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని పడ్డేపాళ్యం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు మహిళలు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబునాయుడు మళ్లీ ముక్యమంత్రి కావాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ మహిళలు ప్రతి ఇంటికీ చీర, గాజులు, పసుపు, కుంకుమలను, ప్రతి ఇంటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి, మహిళలు, ఉన్నం లక్ష్మిదేవి, ఉన్నం వరలక్ష్మి, ఉన్నం వాణి స్థానిక నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్తిక పౌర్ణమిన పూజలు నిర్వహించిన మాజీ మంత్రి పరిటాల సునీత

రామగిరి, జనవరి 27 ప్రభాతవార్త

పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని వెంకటాపురం గ్రామంలోని యల్లమ్మ అమ్మవారికి, అమ్మవారి సన్నిధిలో ఐస్‌తో తయారుచేసిన శివలింగానికి, ఉసిరి చెట్టుకు మాజీ మంత్రి పరిటాల సునీత ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎస్సీ,ఎస్టీలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించండి

- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి

కంబదూరు,నవంబర్ 27,ప్రభాతవార్త:



వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

మండలంలో ఎస్సీ,ఎస్టీలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించాలని ఉరిపాటి బ్రహ్మయ్య మాదిగ ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్యక్రమంలో తాహశీల్దార్ నయాజ్ అహ్మద్‌కు వినతి పత్రం సమర్పించారు.ప్రధానంగా మండలాల్లో కబ్జాలకు గురవుతున్న దళితుల భూములకు రక్షణ కల్పించాలని ఆర్జిలో పేర్కొన్నారు.దళితులు ఇచ్చిన ఆర్జిల పట్లా నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాలకు దిగక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా కన్వీనర్ సాకే గురుమూర్తి,మండల అధ్యక్షులు గంపల రామాంజనేయులు,తాలుకా కో కన్వీనర్ తిప్పేపల్లి రాజు,కృష్ణాపురం బాబు,శెట్టూరు మండలం ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్షతను అరికట్టండి

- స్పందన కార్యక్రమంలో ఎస్సీఎస్టీ జేఎసి దళిత గిరిజన సంఘాలు ఆర్డిఓకు వినతి

కంబదూరు,నవంబర్ 27,ప్రభాతవార్త:

వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

మండలంలోని కురాకులపల్లి గ్రామంలో ఎస్సీలు ఎదుర్కొంటున్న కుల వివక్షతను అరిట్టాలని ఎస్సీస ఎస్టీ జేఎసి దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కళ్యాణదుర్గం ఆర్డిఓ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆర్డిఓ రాణి సుస్మితకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురాకులపల్లి గ్రామంలో ఎస్సీల పట్ల అంటరానితనం,రెండు గ్లాసుల పద్ధతి,ఆలయాల బహిస్కరణ చేస్తూ అగ్రవర్ణాల వారు కుల వివక్షతను చూపించడం సరికాదన్నారు.ఆ గ్రామంలో దళితులను మానసికంగా హింసిస్తున్నారని ఎస్సీ,ఎస్టీ జేఎసి నాయకులు మీడియా ఎదుట ఆగ్రహం వ్యక్తం యేశారు.గతంలో ఆ గ్రామంలో దళితుల కుల వివక్షతను ఆరికట్టి చర్యలు తీసుకోవాలని ఆర్జీలు ఇచ్చినప్పటికి ఆధికారులు పట్టించుకోకుండా నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని ఆధికారులప మండిపడ్డారు.ఇప్పటికైనా సంబంధిత ఆధికారులు చర్యలు తసుకోని దళతులకు సమాజంలో సమాన హక్కులు,స్వేచ్ఛ స్వాతంత్ర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యమ్రంలో ఎస్సీ,ఎస్టీ జేఎసి దళిత గిరిజన సంఘాల తాలుకా అధ్యక్షులు డాబా రమేష్,గోపాల్,దొన తిమ్మప్ప,తిప్పేస్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రారంభమైన నిత్య అన్నదానం

కంబదూరు,నవంబర్ 27,ప్రభాతవార్త:

అన్నదానం చేస్తున్న దృశ్యం

అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం గురు సాంవమి రాము,నరసింహులు, ఆలయ కమిటీ చైర్మన్ గండికోట నారయణ సోమవారం ప్రారంభించారు.రెండు రోజుల కిందట అయ్యప్ప స్వామి,సుబ్రహ్మణ్యేశ్వర స్వామి,గణపతి,నూతన విగ్రహాలు,ధ్వజస్తంభం ఆలయంలో ప్రతిష్టాపన చేశారు.ఇప్పటికే 150 మందికి పైగా అయ్యప్ప మాలను వేసుకున్నారు.ఈ సందర్భంగా విత్యా అన్నదానం చేస్తున్నట్లు తెలియజేశారు.

## ఎంపిపి ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి పూజలు

పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కంబదూరు,నవంబర్ 27,ప్రభాతవార్త: కార్తీక పౌర్ణమి సందర్భంగా కంబదూరు మండల పరిధిలోని ములకనూరు శివాలయంలో సోమవారం మండల ఎంపిపి తిమ్మరాజమ్మ గోవిందు,సతి సమేతంగా ప్రత్యేక కార్తీక మాసం పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలంతా ఆయురారోగ్యాలతో 

03ATP27_03ATP27.qxd 27-11-2023 PM 11:24 Page 1



# టీచర్లకు ఇచ్చిన చార్జి మెమోలను ఉపసంహరించుకోవాలి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త

చిన్నచిన్న కారణాలతో ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనంకు విఘా తం కలిగించే చార్జీ మెమోలను తక్షణం ఉపసంహరించు కోవా లని యూటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం అనంత పురం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం లింగమయ్య అధ్యక్షతన స్థానిక రాజేంద్ర మున్సిపల్ హై స్కూల్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. ఆర్థిక నేరాలు చేసేవారికి విధించే శిక్షలు ప్రయోగిస్తూ, ఆర్థిక ప్రయోజనాలకు విఘా తం కలిగించే ఉత్తర్వులు రద్దు చేశాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు పాఠశాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణలోకి తీసుకోకుండా, పాఠశాలలో ఏ పొరపాటు జరిగినా ఉపాధ్యాయులచే బాధ్యత చేయడం తగదని చెప్పారు. విద్యార్థులకు చదువు రాకపోవడానికి కారణాలు విశ్లేషణ చేయకుండా, పాఠశాలలపై దాడి చేయడం తగదని చెప్పారు. ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి మీ పర్యవేక్షణ ఉపయోగం పడుతుందా లేక ప్రభుత్వ విద్యా రంగం బలహీనపడటానికి దోహదపడుతుందో లేదో విశ్లేషణ చేసుకోవాలని హితవు పలికారు. అత్యంత ప్రతిభతో ఉపాధ్యా యు లుగా సెలెక్ట్ అయ్యారు. తప్ప ఎవరి దాయాదాక్షణ్యం మీద ఆధారపడి ఉద్యో గం సంపాదించుకోలేదని ఉపాధ్యాయులను విమర్శలు చేసేవారు గ్రహిం చాలని కోరారు. విద్యార్థికి చదువు చెప్పడానికి నియామకం చేయబడ్డ ఉపాధ్యాయుల చేత బోధనేతర పనులకు మాత్రమే పరిమితం చేయడం గమనించాలని విమర్శించారు. తక్షణం చార్జిమెమోలను ఉపసం హరించుకోక పోతే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ ఉపాధ్యాయుల బది లీలు, ప్రమోషన్స్ వెంటనే నిర్వహించాలని కోరారు. మున్సి పాలిటీ ఉన్నత పాఠశాలలో విద్యా ర్థుల సంఖ్యపెరిగిందని, అన్ని పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ సౌకర్యం, మెడికల్ బిల్స్ సమస్య పరిష్కారం చేయాలని కోరారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ దశలు వారీ ఆం దోళన పోరాటం కార్యక్రమా ల కు పిలుపునిచ్చారని తెలి పారు. ఈ ఆందోళన పోరాటక పోరాట కార్యక్రమంలో ఉపా ధ్యాయు లందరూ హాజరై విజయ వంతం చేయాలని, సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గ మని డిసెంబర్ 30వ తేది రాష్ట్ర కేంద్రంలో జరిగే ధర్నాని విజ యవంతం చేయాలని కోరారు. యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లా డుతూ.. సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరు ద్ధరిస్తానని చెప్పిన ముఖ్య మంత్రి అందుకు విరుద్ధంగా దాని కంటే అతి దుర్మార్గమైన జిపిఎస్‌ని బల వంతంగా అమలు చేస్తే యూటిఎఫ్‌గా ప్రతిఘటన చేస్తామని హెచ్చరించారు.



గోవిందరాజులు, లింగమయ్య

**నూతన జిల్లా కమిటీ ఎన్నిక :** ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్‌కుమార్ సహాయకులుగా సీనియర్ నాయకులు మహ్మద్ జీలాన్ ఆధ్వ ర్యంలో అనంతపురం జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎ న్నికైనట్లు ప్రకటిం చారు. అనంతపురం జిల్లా గౌరవాధ్యక్షులుగా ఎస్‌వివి.రమణయ్య, అధ్యక్షు లుగా వి.గోవిందరాజులు, సహాధ్యక్షులుగా ఆర్.రామప్పచౌదరి, సహాధ్యక్షు రాలుగా ఎన్.సరళ, ప్రధాన కార్యదర్శిగా సి.లింగమయ్య, కోశాధికారిగా ఎం.రాఘవేంద్ర, కార్యదర్శిలుగా బిజి.ప్రమీళ, వి.అర్జున, ఎన్.హనుమ ంతరె డ్డి, పి.అబ్దుల్ వహాబ్‌ఖాన్, బి.సంజీవ్‌కుమార్, హెచ్.రవికుమార్, రఘురా మయ్య, కె.శేఖర్, రాష్ట్ర కౌన్సిల్స్‌గా సి.లింగమయ్య, వి.గోవింద రాజులు, ఎన్.దేవేంద్రమ్మ, పి.ఈశ్వరయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా వి. సుబ్బరా యుడు, మెంబర్స్‌గా వై.వెంకట్రామిరెడ్డి, ఎం.రాజేంద్ర, ఎన్. ఓబు లేసు, ఎం.చిత్తప్ప, బి.గంగాధర్, జి.రామాంజి నేయులు, జి.సూర్యనా రాయణ ఎన్నికయ్యారు.

# శివనామ...సర్మణతో మారుమ్రోగిన శివాలయం
## భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమివేడుకలు

బుక్కరాయసముద్రం నవంబర్ 27 ప్రభాతవార్త

శివనామ సర్మణతో మారు మ్రోగిన శివాలయం సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగ బుక్కరాయసముద్రం మండల పరిదిలోని ముసలమ్మకట్ట సమీ పంలో వెలసిన శ్రీ కాశీ విశాలాక్షి సమేత శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి దేవాల యం లో 44వ వార్షిక అన్నాభిషేక మహోత్సవం అత్యతం గణంగ నిర్వహిం చిన ట్లు దేవా లయం ప్రదానస్వామిజీ శ్రీ అన్నామలైస్వామిజీ తెలిపారు. ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగ స్వామివారికి ఉదయం తెల్లవారు ఝామున గణపతిపూజ, కలశపూజ, రుద్రాభిషేకం, సర్వాభిషేకం, అన్నాభిషేకం, మహామంగళ హారతి, అన్నాభిషేక దర్శనం తీర్థప్ర సాదు పంపి ణీచేశారు.

కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారమై వెలసియున్న శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి వారి అన్నాభిషేక దర్శనం వలన సర్వపాపాలు తొలగి ఐశ్వర్యాబి వృద్ధి కలుగును స్వామివారి అన్నాభిషేకం యొక్క అన్నప్రసాదము స్వీకరించడం వలన సర్వపాపాలు తొలగి ఆయురారోగ్యం కలుగునన్నారు. అనంతరం దేవాలయం ప్రాంగణం అంత భక్తులతో కిటకిట లాడింది. స్వామివారిని దర్శనం కొరకు అధిక సంఖ్యలో బారు తీరిన భక్తులు స్వామివా రిని దర్శిం చుకొన్నారు. మహిళా భక్తులు కార్తీ క దీపాలు వెలుగించుకొని కోరికలు తీర్చుకు న్నారు. దేవాలయం ప్రాంగణం లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమ ంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అ ర్చకులు మణికంఠ, రమణ తోపాటు దేవాలయం కమిటి సభ్యలు, శిదీక్ష స్వా ములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అన్నాభిషేకం అలంకరణలో శ్రీ కాశీవిశ్వనాథుడు

ప్రత్యేక అలం కరణలో శ్రీ కాశీ విశాలాక్షి అమ్మ వారు

కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళా భక్తులు

# నాడు - నేడు ద్వారా మారనున్న అంగన్‌వాడీ రూపురేఖలు

శింగనమల, నవంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మన అంగన్‌వాడీ నాడునేడు ద్వారా రూపురేఖలు మార్చే ందుకు చర్యలు తీసుకుందని అందులో భాగంగా నిధులు విడుదల చేసిందని కావున అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు అంగన్‌వాడీ కా ర్యకర్తలు తమతమ అంగన్‌వాడీ కేంద్రాలకు కావాల్సిన సౌకర్యాలను తెలపాలని సమగ్ర శిక్ష ప్రాజెక్టు కోఆర్డినేటర్ జె.వరప్రసాద్‌రావు తెలి పారు. సోమవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో ఆ యన అంగన్‌వాడీ నాడు నేడు ప్రాజెక్టు స్థాయి శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలకు చేయాల్సిన పనులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.ఎన్. శ్రీదేవి హాజర య్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వా డీల కు కావాల్సిన ప్రహారీగోడ, టాయి లెట్స్, విద్యుత్ సౌకర్యం, మంచి నీటి సౌకర్యం, రంగులు తదితర పనులు నాడునేడు ద్వారా చేపడుతున్నట్లు కా వున అంగన్‌వాడీ కార్యకర్తలు తమతమ అంగన్‌వాడీ సమీపంలో కావాల్సిన పనులను గుర్తించాలి, వెంటనే పాఠశాల లకు వచ్చే పిల్లల తల్లుల కమిటీలను ఎన్నుకోవాలి, కమిటీ తరుపున బ్యా ంకులో అకౌంట్ ఓపెన్ చేయాలన్నారు. ఏఏ పనులకు సంబంధించిన వివరా లను సూపర్‌వైజర్లు వెంటనే సంబంధించిన వివరాలను అప్‌లోడ్ చేయా లన్నారు. ఈ అవకాశాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు వినియోగించుకుని తమ అంగన్‌వాడీ కేంద్రాలను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు హేమలత, ధనలక్ష్మి, కౌశల్య, అన్నపూర్ణ, ఉమా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జె.వరప్రసాద్‌రావు

శిక్షణకు హాజరైన అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు

# రాష్ట్రస్థాయి జూడో పోటీలకు సాయి విజ్ఞాన్
## పాఠశాల విద్యార్థులు ఎంపిక

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికైన సాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సా యి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు ఆర్‌డిటి జోనల్ లెవెల్ జూడో ఛాంపియన్ షిప్ 2023లో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపి కయ్యారు. ఇందులో పాఠశాల డైరెక్టర్లు సి.కరుణాకర్‌బాబు, ఎంపి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జి.లావణ్యరామ్, పాం ఠశాల పిఇటిఇ వన్నూర్‌స్వామి పాల్గొన్నారు. పాఠశాలలో చదువుతోపాటు విద్యార్థులను క్రీడల్లో కూడా రాణించాలని ప్రోత్సహించడం జరిగింది. అలాగే విద్యార్థులు జోనల్ లెవెల్‌లో తమ ఆటను చక్కగా కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎస్.కౌశిక్ చౌదరి, ఎస్.శివకుమార్ యాదవ్ (బంగారు పతకాన్ని), జి.శ్రీకాంత్, కె.వరుణ్, ఎం.గణేష్ (వెండి పతకాన్ని), కె.రోహిత్, జి.వివేకానంద, కె.సాయినాథ్‌రెడ్డి, ఆర్.కిషోర్‌నాయక్, ఎన్.శివ శంకర్‌రెడ్డి (కాంస్య పతకాన్ని) సాధించడం జరిగింది. అలాగే రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా గెలుపొందాలని విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదం డ్రులు కూడా పాల్గొన్నారు. తల్లిదం డ్రులు సాయి విజ్ఞాన్ పాఠశాలలో చదువు పట్ల మాత్రమే కాకుండా క్రీడల పట్ల యాజమాన్యం తమ పిల్లలను ప్రోత్సహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# సజావుగా సాగిన గ్రామ సభ

అనంతపురం రూరల్,నవంబర్27ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీలో సోమవారం సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ అధ్యక్షతన పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా నిర్వహించిన గ్రామ సభ సాజావుగా సాగింది. ముందుగా కార్యదర్శి గతంలో గ్రామంలో చేసిన పనులను,తీర్మానాలను చది వి సభ్యులకు వినిపించారు. ఈ సందర్భంగా పంచాయితీలో ఏమైనా సమ స్యలు ఉంటే తెలపాలని కార్యదర్శి అడగగా పలువురు సభ్యులు వారి సమ స్యలు తెలియజేయడంతో వాటీ పరిష్కరానికి తప్పకుండా కృషి చేస్తామని సర్పంచ్,కార్యదర్శి సభ్యులకు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్, పంచా యితీ కార్యదర్శి మాట్లాడుతూ అనంత అర్బన్ ఎమ్మెల్యే సహకారంతో సోమవారం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు కొంతమంది సభ్యులు హాజరైకావడంతో పంచాయితీ అభివృద్ధికి సహకరించాలని సభ్యుల ను కోరడంతో తప్పకుండా పంచాయితీ అభివృద్ధికి మావంతు సహయ సహకా రాలు ఎల్లాపుడు ఉంటామని సభ్యులు తెలపడంతో సభ్యులందరికి వారు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దేరా జ్యోతి,శిరోమణీ,శ్రీలత, సరస్వతి, భాస్కర్‌రెడ్డి, హనుమంతు, అంజి, ఎంపిటిసిలు మహబూబ్ బీ,నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడర్డిని కలిసిన తరిమెల గోకుళ్‌రెడ్డి

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో తరిమెల గోకుళ్‌రెడ్డి

శింగనమల, నవంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యుత్, సైన్స్ అండ్ టెక్నాలజీ అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తాడిపత్రిలో సామాజిక సాధి కార బస్సు యాత్రలో పాల్గొనే ందు కు వచ్చిన సందర్భంగా తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నివాసం లో వైసీపీ సీనియర్ నాయకులు తరిమెల వంశీగోకుళ్‌రెడ్డి, బోయ జయరామ్, మధు, మాజీ జడ్పిటిసి రామకృష్ణలు మర్యాద పూర్వకంగా కలిశారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

రాప్తాడు, నవంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శ్రీమణి కంఠ సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామోత్సవం ఘనంగా నిర్వ హించారు. సోమవారం ఉద యం నుంచి వందలాది మంది అయ్యప్ప మాలధారులు సేవలో పాల్గొన్నారు. అయ్యప్ప కన్నె స్వాములు అయ్యప్ప విగ్రహా లకు ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అనంతరం హోమం, అన్నదాన కార్యక్రమాలు నిర్వ హించారు. కార్యక్రమానికి సు మారు వందలాది మంది అ య్యప్పలు, గ్రామస్తులు హాజర య్యారు. సాయంత్రం పట్టణ వీధుల్లో అయ్యప్ప, విగ్రహానికి చిత్రపటాలను ప్రత్యేక అలం కరణతో పల్లకిని తయా రు చేసి ఊరేగించారు. మాలధారులు అ య్యప్ప భక్తి పాటలు పాడు తూ ముందుకు సాగారు. వైఎస్ ఆర్ సిపి సీనియర్ నాయకుడు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి, అయ్యప్ప స్వా మిరథాన్ని ప్రారంభించారు. ఈ కార య్రక్రమాన్ని గురు స్వాములు మాన్లు కోసే వెంకటరాముడు, కుమ్మర రాము, అయ్యప్పలు గ్రామ పెద్దలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప గ్రామోత్సవం సందర్భంగా రాప్తాడు సందడిగా మారింది.

అయ్యప్ప స్వామి గ్రామోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

# ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకం ద్వారా ఆయుష్‌మాన్ భారత్ హెల్త్ కార్డు డోర్ టు డోర్ డెలివరీ

కూడేరు, నవంబర్ 27 ప్రభాతవార్త

ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన పథకంలో ఆయుష్‌మాన్ భారత్ హెల్త్‌కార్డు ప్రతి కుటుంబానికి వాలెంటీర్ ద్వారా కానీ ఏఎన్ఎం ద్వారా డోర్ టు డోర్ వచ్చి మీకు ఇవ్వడం జరుగుతుందని రవీంద్ర హెల్త్ సూపర్‌వైజర్ వరలక్ష్మి, సిహెచ్ఓ డాక్టర్ శ్రావణి, మెడికల్ ఆఫీసర్ మురళీలు తెలియజేశా రు. ఈ కార్డు 5 లక్షల వరకు మీ కుటుంబ సభ్యులకు ఆసుపత్రిలో ఉచితం గా ట్రీట్‌మెంట్ ఇవ్వబడును. ఈ స్టేట్ కాకుండా ఇతర స్టేట్‌లో ట్రీట్‌మెంట్ 5 లక్షలు వరకు ఉచితం. అదే విధంగా ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన కింద గర్భవతి నమోదు చేసుకున్నాక వెయ్యి రూపాయలు డాక్టర్ రెండు చెక్‌పను అయిన 6 నెలలకు 2వేలు, కాన్పు తర్వాత 3 టీకాలు పూర్తి అయినాక 2వేలు, మొత్తం 5వేలు ఇవ్వబడును. అదే విధంగా జనని సురక్ష యోజన ద్వారా ప్రభుత్వ ఆసు పత్రిలో కాన్పు అయిన వెంటనే రూ.1000 ఇస్తూ జనన ధ్రువీక రణ పత్రం ఇవ్వబడును. అదే విధంగా టిబి వ్యాధి గ్రస్తులకు వారి జీవనమునకు వారి బ్యాంకు అకౌంట్‌లో డైరెక్టుగా 500 వేయ డం జరుగుతుంది. ఈ కార్యక్ర మంలో రవీంద్ర హెల్త్ సూపర్‌వై జర్ వరలక్ష్మి, సిహెచ్ఓ డాక్టర్ శ్రావణి, మెడికల్ ఆఫీసర్ మురళీ, ఆరోగ్య కార్యకర్త ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

# సీనియర్ జర్నలిస్ట్ కెపి కుమార్‌కు ప్రధాని మోదీ న ఉంచి విక్సిత్ భారత్ క్విజ్ ప్రశంసా పత్రం

అనంతపురం, నవంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న విక్సిత్ భారత్ క్విజ్ పోటీల్లో పాల్గొని సరైన సమాధానాలు చెప్పినందుకు అనంతపురం నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కెపి.కుమార్‌ను అభినందిస్తూ ప్రధానమంత్రి నరే ంద్రమోదీ ఆన్‌లైన్ ద్వారా ప్రశంసా పత్రాన్ని పంపా రు. గత కొన్ని నెలల క్రితం జాతీయ స్థాయిలో జరిగిన వివిధ ఘటనలు, జాతీయ స్థాయి సదస్సులకు, కార్యక్రమాలకు సంబంధించి ఆన్‌లై న్ ద్వారా అడిగిన మొత్తం పది ప్రశ్నల్లో ఎనిమిదింటికి సరైన సమా ధానాలు చెప్పినట్లు కెపి కుమార్ పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ ప్రశంసా పత్రాన్ని డౌన్‌లోడ్ చేసుకోమని సమాచారం రావడంతో ఆ ప్రశంసాపత్రాన్ని స్వీకరించడం జరిగిం దన్నారు. దీక్షిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా అనేక రకాలైన ప్రశ్నలను భారతీయు లకు ముఖ్యంగా విద్యార్థులకు, మేధావులు, వివిధ రంగాల వారికి అనుసంధా నిస్తూ నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ క్విజ్‌లోని ప్రశ్నలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని, వారి మేధో వికాసానికి వారికున్న పరిజ్ఞానాన్ని పరీక్షిం చుకునేందుకు తెలియని అంశాలపై దృష్టి సారించేందుకు దోహదపడేలా ఉన్నాయని తెలిపారు.

కెపి కుమార్

# రాష్ట్రం మహాధర్నాలో జిల్లా రైతు సంఘం నేతలు

మహాధర్నాలో జిల్లా రైతు సంఘం నేతలు

శింగనమల, నవంబర్ 27 ప్రభాతవార్త

మోదీని గద్దె దించుదాం.. దేశా న్ని కాపాడుదాం అన్న నినాదంతో రైతు సంఘం సమన్వయ సమితి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విజయవాడలోని జింకానా గ్రౌండ్ లో మొదటి రోజు రాష్ట్ర మహాధ ర్నా కార్యక్రమంలో ఏఐకెఎస్ జాతీయ అధ్యక్షులు రావుల వెంక య్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి.ప్రసాద్, అనంతపురం రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్, అధ్యక్షులు గోవిందు, వై.సూర్యనారాయణరెడ్డి, నారాయ ణస్వామి, వన్నారెడ్డి, బండి రామకృష్ణ, మనోహర, రామాంజినేయులు, రా ము, చలపతి, నీలపాల రామకృష్ణ, లలితమ్మ, రెడ్డెప్ప, మహాదేవ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మాలదారులకు అన్నదాన కార్యక్రమం

పూజల్లో పాల్గొన్న ప్రభుదాస్ కుటుంబ సభ్యులు

నార్పల రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త

కార్తికపౌర్ణమిని పురస్కరిం చు కుని సోమవారం మండల కేంద్ర ంలోని గంగమ్మ ఆలయం సమీ పంలో అయ్యప్ప మాల, శివస్వా ములకు పంచాయతీ కార్యాలయం లో విధులు నిర్వహి స్తున్న కాగోళ్ల ప్రభుదాస్ అన్నదాన కార్యక్రమా న్ని ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా మండలంలో మాల వేసిన దాదాపు 150 మందికి ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుదాస్ కుటుంబ సభ్య లు పూజల్లో పాల్గొన్నారు. అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించడం పట్ల అయ్యప్ప, శివస్వాములు కాగోళ్ల ప్రభు దాస్ కుటుంబసభ్యులు ఆయురా రోగ్యాలతో అష్టైశ ర్యాలతో బాగుండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమ ంలో పంచాయతీ సెక్రటరీ అశ్వత్థ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

దీపాలను వెలిగిస్తున్న భక్తులు

రాప్తాడు, నవంబర్ 27 ప్రభాతవార్త

శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తిక పౌర్ణమి అందులో సోమవారం కావడంతో మండల కేంద్రంలోని శివాయాలు భక్తులతో సోమ వారం కిటకిటలాడాయి. భక్తుల శివనామస్మరణతో ఆలయాలు మారుమో గాయి. సోమవారం తెల్లవారుజామున నుంచి భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు ప్రారంభించి భక్తి శ్రద్ధలతో దీపాలు వెలిగించారు. శివాలయాల్లో భక్తుల సందడి నెలకొంది.

# రోడ్డు ప్రమాదంలో రాజారెడ్డికి గాయాలు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన రాజారెడ్డి

అనంతపురం, నవంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

ఏఐటియుసి అనంత పురం జిల్లాప్రధాన కార్య దర్శి రాజారెడ్డి అనం తపురం నగరంలో సోమ వారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాల పాల య్యా రు. తలకి, చేతులకు ఇతర చోట్ల తీవ్రగాయాలు కావడంతో రాజారెడ్డిని అనంతపురం ప్రభుత్వా సుపత్రికి చికిత్స కోసం తరలించారు. ప్రస్తు తం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా అన్నదానం

అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, నవంబర్ 27 ప్రభాతవార్త

ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ ఎరువుల కంపెనీ 54 సంవత్సరాలు పూర్తి చేసు కొని 55 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సంద ర్భంగా ఉమ్మడి అనంత పురం జిల్లాలో నవంబర్ 1వ తేదిన ఉంచి నవంబర్ 27వ తేది వరకు అనేక ప్రాంతాల్లో వివిధ పంట లపై 22 రైతు అవగాహన సదస్సులు నిర్వహించారు. రబి సీజన్‌లో పంటలలో సూక్ష్మ పోషకాలు ప్రాముఖ్యతను రైతులకు తెలియజేశారు. అనంతరం ఏరిస్ సిబ్బంది వారిచే నిర్వహిస్తూ, సోమవారం అనంతపురం, సత్యసాయి జిల్లాలో పలు చోట్ల అన్నదాన కార్యక్ర మాలు నిర్వహించారు. ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ పుట్టిన రోజు సందర్భంగా మరెన్నో రైతు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాల ని, రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఏరీస్ ప్రతినిధులు, శ్రీజయ ప్రదీప్ సుబ్రమ నియన్, నాగేశ్వరరావు, రాజశే ఖర్, డిఎస్.నాయుడు, రమేష్, శ్రీనివాస్, పురుషోత్తం, వెంకటేష్, కుమార్‌స్వామి, హనుమంతరెడ్డి, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

# పెరవలిలో బాబు భవిష్యత్తుకు గ్యారెంటీ

కరపత్రాలను ప్రదర్శిస్తున్న టీడీపీ నేతలు

శింగనమల, నవంబర్ 27 ప్రభాతవార్త

అనంతపురం టీడీపీ పార్లమె ంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివా సులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, టూమెన్ కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు ఆదేశాల మేరకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం పెరవళి గ్రామంలో బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యరకమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మారుతినాయుడు, దాసరి గంగా ధర్, ఆదినారాయణ, సాధిక్‌వలి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కార్తిక శుద్ధ పౌర్ణమి సందర్భంగా పరమ-శివునికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో పరమ శివుడు

శింగనమల,

నవంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కుమ్మర వీధిలో వెలసిన శ్రీగణపతి సమేత భవాని నీలకంఠేశ్వరస్వామికి సోమవా రం కార్తిక శుద్ధ పౌర్ణమి కృతిక నక్షత్రం సందర్భంగా ప్రత్యేక అలంకరణ చేసి పంచామృతాభిషేకాలు, మారేడు పుష్పా ర్చన, తీర్థప్రసాద వినియోగం, మహా మంగళ హారతి వైభవంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనా న్నారు.

# న్యాయ సేవా రత్న అవార్డు అందుకున్న విశ్రాంత జిల్లా జడ్జి కిష్టప్ప

విశ్రాంత జిల్లా జడ్జి కిష్టప్పను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం, నవంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

జాతీయ న్యాయ దినో త్సవం సందర్భంగా న్యూఢిల్లీ, ఆంధ్ర భవన్‌లో ఈ నెల 26న జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ రైట్స్ ప్రొటెక్షన్ ఆధ్వ ర్యంలో ఆంధ్రప్రదేశ్ బిసి క మిషన్ సభ్యులు రిటైర్డ్ జిల్లా జడ్జి యం.కిష్టప్పకి ఆంధ్రాభవన్ అధికారులు న్యాయసేవా రత్న అవార్డు ఇచ్చి సత్కరించారు. ఇదే కార్యక్ర మంలో సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు తిప్పినేని రామదాసప్ప నాయుడు రాసిన పేదల న్యాయమూర్తి కిష్టప్ప పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో కడప, చిత్తూరు, అన్నమయ్య, అనంత పురం జిల్లాల నుంచి

04ATP27_04ATP27.qxd 27-11-2023 PM 11:23 Page 1



## నారా చంద్రబాబు నాయుడు,లోకేష్ జనంలోకి వస్తే వైసిపికి ఎందుకు అంత భయం

### - నారా లోకేష్ యువ గళం పాదయాత్రకు సంఘీభావంగా రూరల్‌లో మాజీ మంత్రి పరిటాల సునీత పాదయాత్ర,
### - భారీగా పాదయాత్రలో పాల్గొన్న పార్టీ శ్రేణులు,కార్యకర్తలు

పాదయాత్ర చేస్తున్న దృశ్యం

బాబు ష్యూరిటీ భవి ష్యత్‌కు గ్యారెంటీ నిర్వహిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ జనంలోకి వస్తే వైసిపికి ఎందుకు అంత భయమని మాజీ మంత్రి పరిటాల సునీత తెలిపారు.సోమవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాద యాత్ర 79 రోజులు తరువాత చేరుకున్న సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీ సమీపంలోని నగిగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి లోకేష్ పాదయాత్రకు ఎలాంటీ ఆటంకాలు కల్గకుండా ముందుకు సాగాలని ఆకాక్షించారు. అక్కడి నుంచి ద్వారకా విలాస్ వరకు పాదయాత్రను సాగించి అనంతరం పాపంపేటలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి స్థానిక,మండల నాయకులతో కలసి నిర్వహించారు. చంద్ర బాబు,లోకేష్ సర్యటనలకు అనూహ్యమైన స్పందన వస్తుండంతో వాటీ ని ఓర్వలేక బాబుపై అక్రమ కేసులు పెట్టీ జైలుకు పంపడం జరిగిందన్నారు. బాబు జైలుకు వెళ్లి తరువాత యువగళం పాదయాత్ర నిలిసిపోవడం జరిగి ందని మళ్ళీ తిరిగి 79 రోజులు తరువాత లోకేష్ పాదయాత్రను ప్రారంభిస్తే గతం కంటే ఎక్కువ మంది ప్రజలు వచ్చి స్వాగతం పలుకుతుంరంటే టీడ పిపై ప్రజలకు ఎ్త నమ్మకం ఉందో అర్థం అవుతుందన్నారు. వైఎస్సాసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర మొత్తం అస్తవ్యస్తంగా మారిన ఏపికి మంచి రోజు రావాలంటే నారా చంద్ర బాబునాయుడు మళ్లీ సిఎం కావాల్సిందేనాని మాజీ మంత్రి పరిటాల సునీత తెలిపారు.ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నియోజ కవర్గంలోని గ్రామాల్లో రోడ్లు, ఇళ్లు,తాగునీరు అందించా లేని అసమ ర్థుడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు.అనంతరం గ్రామంలో ఇంటీం టీకి తిరిగి ప్రస్తుతం ఏం పథకాలు వస్తున్నాయి,ఎంత లబ్ది జరుగుతోందన్న వివ రాలను ఆరా తీశారు. టిడిపి జనసేన సంయుక్తంగా ఇస్తున్న హామీలనీ ఖచ్చి తంగా నెరవేరుస్తామని టిడిపి జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంది ంచే పథకాలు,వాటీ వలన కలిగే లబ్దిని ప్రజలకు వివరించారు.జగన్ ప్రభు త్వం ఎక్కడ చూసినా పథకాల్లో కోతలు పెడుతోందన్నారు. తెలుగుదేశం పా ర్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇలాంటీ పరిస్థితి ఉండదన్నారు. తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రవేశ పెట్టీన మినీ మ్యానిఫెస్టో ద్వారా ఆరు అద్భుతమైన పథకాలను దృష్టిలో ఉంచుకుని టిడిపి జనసేన పార్టీలు ప్రణా ళిక చేశారని ఇది కచ్చితంగా ప్రజల జీవితాల్లో మార్పు తెస్తుందన్నారు. చం ద్రబాబు ఏదైనా ఒక పథకం చెప్పారంటే కచ్చితంగా అన్నీ ఆలోచించే ప్రక టీస్తారన్నారు .ప్రతి కుటుంబానికి న్యాయం చేసే విధంగా పథకాలు ఉం టా యన్నారు. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక సంపాదన తప్ప మరో దాని మీద ధ్యాస లేదన్నారు.వారికి ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడు తున్నా వారికి కనిపించడంలేదన్నారు.ఇలాంటీ ప్రభుత్వానికి మరోసారి ఓటు వేయబో మని ప్రజలే స్వచ్ఛందంగా చెబుతున్నారన్నారు. రాష్ట్రంలోను, రాప్తాడు ని యోజకవర్గంలోను ఆరాచక పాలన సాగుతోందని ఈ ప్రభుత్వం వచ్చిన తరు వాత రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నాశనం చేయడం జరిగిందన్నారు. ఒక్క చాన్స్ అన్ని ప్రజలు వైకాపాకు అవకాశం ఇస్తే అధిక పన్ను లతో ప్రజల నడ్డి విరుస్తున్నారని, కావున ఈ ఆరాచక పాలనకు చరమగీతం పాడాలని ఆమె ప్రజలను కోరారు.ప్రతిపక్ష పార్టీలను అణగ దొక్కడం కోసం ప్రతి చిన్న విష యానికి కేసులతో వేధించడం, బెదిరించడం జరుగుతుందన్నారు. పేద, బడు గు బలహీన వర్గాల అభ్యున్నతి ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్య మవుతుందని దీనిని ప్రజలందరు గమణించాలన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి సీనియర్ నాయకులు,మండల కన్వీనర్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు,మాజీ మండల కన్వీనర్లు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిట పిసిలు,వివిధఅనుబంధ సంఘాల అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళానాయకురాలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో పలుకుబడి ఉన్నవారికే అవకాశాలు

### - జాతీయ స్థాయిలో రాణించిన కదిరి విద్యార్థులు - చేసిన అభివృద్ధి పనులనే చూపుతున్నాం
### - అడ్డగోలుగా మాట్లాడటం తగదు - టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

ఇండోర్ స్టేడియం వద్ద సెల్ఫీ తీసుకు ంటున్న కందికుంట వెంకట ప్రసాద్

జాతీయ స్థాయిలో రాణించిన విద్యార్థులు ప్రచురితమైన పేపర్‌ను చూపుతున్న కందికుంట

కదిరి, నవంబర్ 27 ప్రభాతవార్త

.ప్రజలలో పలుకుబడి ఉన్నవారికే అవకాశాలు వస్తాయని, ఈ విషయం గుర్తించుకుంటే మంచిదని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలి పారు. సోమవారం పట్టణంలోని సిఆర్‌సి క్లబ్‌లో నిర్మించిన ఇం డోర్ స్టేడియంను చూపిస్తూ స్థానిక ప్రజా ప్రతినిధికి కందికుంట వెంకట ప్రసాద్ సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాజకీయాలలో గెల వడం, ఓడిపోవ డం సహజ మని అవకాశాలు ఎందుకు వస్తా యో, రావో చర్చనీయాంశమని అది మీరు ఆలోచన చేసుకుంటే మంచిదని స్థానిక ప్రజా ప్రతినిధికి హితవు పలికారు. ఔరంగజేబు మనవళ్లమేమీ కాదని, అంతా ఇం తా అని గొప్పలు చెప్పుకోవడం సరికాదని రాజకీయాలు నిబద్ధతతో నిజా యితీతో చేయాలని తెలిపారు. నియోజకవర్గ చరిత్రలో ఎవరు ఎమ్మెల్యే అయినా మధ్య, ఎగువ తరగతి నుంచి వచ్చిన వారేనని, జమిందారి వ్యవస్థ, ఉన్నత స్థాయి కుటుంబాల నుంచి వచ్చిన వారు ఎవరూ లేరని ఈ సందర్భ ంగా ఆయన తెలిపారు. ప్రజా సమస్యలను పట్టించుకోవాల్సిన అధికార పక్షం ఇష్టాను సారంగా ప్రతిపక్షాలపై బురద జల్లుతూ అడ్డగోలుగా మాట్లాడటం తగదన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధి గొప్పగా 30 ఏళ్లలో జరగని అభివృద్ధి చేశ్నామని ప్రగల్భాలు పలుకుతు న్నారని ప్రజా ప్రతినిధి చేసిన అభివృద్ధిలో బాగస్వామ్యం ఎంత ఉందో తెలపాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. ప్రతి పక్ష పార్టీ ఎమ్మెల్యేగా అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి వివరిం చాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలకు తెలియజే స్తున్నా.. అప్పట్లో ప్రతిపక్షంలోన్న మేము ఇండోర్ స్టేడియం నిర్మాణంకు నిధులు లేక ఇబ్బం దులు పడ్డామని, ఈ ప్రాంతంలో ఉన్న పిల్లలు పెద్ద ఎత్తున క్రీడల్లో రాణించాలి, మాన సిక ఉల్లాసం, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్న ఆలోచనతో రాజ్య సభ సభ్య లు, ఎంపితో కొట్లాడి 10 లక్షల నిధులు తీసుకొచ్చా మని, ఎమ్మెల్యే నిధుల తో స్టేడియంను నిర్మిం చామని గుర్తు చేశారు. దీని ఫలితం నియోజ కవర్గా నికి ఏరకంగా ఉపయోగ పడిందో అందరికీ తెలిసిన విషయం అన్నారు. నలు గురు పిల్లలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని, జాతీయ స్థాయిలో నిర్వహించిన టోర్నమెంట్‌లో కదిరి పిల్లలు పాల్గొని ప్రతిభ కనబర్చా రన్నా రు. అది ఊరి పట్ల కానీ, సమాజం పట్ల, సమాజంలో అన్ని వర్గాలు ముఖ్య ంగా యువత పట్ల మాకున్న చిత్తశుద్ధి అని ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధికి తెలియజేస్తున్నామన్నారు. డిగ్రీ కళాశాలలో ఆర్డిటి సహకా రంతో కమ్యునిటీ హాలును నిర్మించామని, ప్రారంభం కూడా తానే చేశాన న్నారు. చేసిన అభివృద్ధి పనులనే ప్రజలకు వివరిస్తున్నామని, అర్థం చేసుకో కుండా అడ్డగోలుగా మాట్లాడటం తగదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## పల్లెలకు రక్షిత నీరిచ్చాము... నిర్వహణ ఆధ్వాన్నంగా మార్చారు

### సెల్ఫీ ఛాలెంజిలో మాజీ మంత్రి కాలవ

సెల్ఫీ దిగుతున్న మాజీ మంత్రి కాలవ

రాయదుర్గం, నవంబర్ 27 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గంలోని పల్లెల్లో ప్రజలకు రక్షిత మంచినీరు అందించేందుకు తన హయాంలో కృషిచేశామని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50వారాల సెల్ఫీ ఛాలెంజిలో భాగంగా కనేకల్లు మండలం ఆలూరఉ సమీపంలోని శ్రీరా మిరెడ్డి తాగునీటి పంపుహౌస్ వద్ద సోమవారం ఆయన 33వ సెల్ఫీ విడి యోను విడుదల చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాక ఆగిపోయిన శ్రీరా మిరె డ్డి పథకానికి సంబంధించి అధికారులతో సమీక్షచేసి, అప్పట్లో జిల్లా కలెక్టర్ సహకారంతో పనులను పూర్తి చేశామని తెలిపారు. 2007లో కాంగ్రె స్ హయాంలో పనులు మొదలైనా అవి 2014దాకా పూర్తి కాలేదన్నారు. తాను చొరవ తీసుకుని నియోజకవర్గంలో 114 గ్రామాలకు ఈ పథకం ద్వారా మంచి నీటి సదుపాయం కల్పించామన్నారు. తన అయిదేళ్ల పాలనలో రక్షిత తాగునీటి పథకాన్ని ఇబ్బందులు లేకుండా నడిపించామన్నారు. వైసిపి ప్రభు త్వం వచ్చాక సదరు పథకంపై కనీస శ్రద్ధ చూపడం లేదన్నారు. తాను శాసన సభ్యుడిగా ఉన్న సమయంలో వేసవి దృష్ట్యా ఎక్కడ మంచినీటి సమ స్య రాకుండా ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో సమీక్షా సమావే శాలు నిర్వహించేవారమన్నారు. గతేడాది హగరి ఉధృత ప్రవాహం వల్ల దెబ్బ తిన్నపైపు లైన్లను కొన్ని నెలల పాటఉ పట్టిం చు కోలేదన్నారు. కనీస మరమ్మ త్తులు కూడా చేసిన పాపాన పో లేదన్నారు. ఇప్పటికి కొన్ని గ్రా మాల్లో తాగునీటి సమస్య ఉండ డం దురదృష్టకరమన్నారు. తాము రెండోసారి అధికారంలోకి వచ్చి ఉంటే ప్రతి ఇంటికి కొళాయి ఏర్పాటు చేసి, రక్షిత మంచి నీటి సౌకర్యం కల్పించేవారమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రఎ శపెట్టిన ఇంటింటికి కొళాయి పథకాన్ని రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పట్టిం చుకోవడం లేదన్నారు. ప్రజల సమస్యలను తీర్చే వారెవరో, మంచి పాలన అందించే వారెవరో ఆలోచన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజ లం దరూ బాగుండాలని కోరుకునే నాయకుడు చంద్రబాబని, మళ్లీ ఆయన్నే ఆశీర్వదించాల్సిన సమయం వచ్చిందని కాలవ శ్రీనివాసులు గుర్తు చేశారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వామే

### - ఇంత మేలు చేసిన ముఖ్యమంత్రిని మళ్లీ ఆశ్వీదించాలని ప్రజలను కోరిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,
### - గ్రామంలో ప్రతి కుటుంబానికి జరిగిన మంచిని అడిగితెలుసుకున్న ఎమ్మెల్యే,

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,

ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిను గజమాలతో సన్మానిస్తున్న మహిళాలు.

అనంతపురం రూరల్,నవంబర్ 27 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న ముఖ్య మ ంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని ఇంత మంచి చేసిన సిఎం ను మళ్లీ ఆశ్వీదిం చాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రజలను కోరారు. ముందుగా గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచి వాలయం,రైతు భరోసా కేంద్రం, జగనన్న పాల వెల్లువ, అంగన్ వాడి కేంద్రాలను సర్పంచ్, వైఎస్ ఎంపిపి, స్థానిక,మండల నాయకులతో కలసి ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాప్తాడు నియో జకవర్గం అనంత రూరల్ మండలం చియ్యేడు పంచాయితీలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచ్ గంగాధర్‌రెడ్డి,వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి, స్థానిక,మండల నాయ కులతో కలిసి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేపట్టి గ్రామంలోని ఇంటీ ంటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలు అందుతున్నయా అన్ని ప్రజలను అడిగి తెలుసుకున్ని ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గురించి వివరించారు.

ఎన్నికల సమయ ంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత సిఎం వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డికే తక్కుతుందన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు చూశా ము కాని ఏ ప్రభుత్వం లోనైనా నాలుగు సంవత్సరాల కాలంలో ఒక్కో కుటు ంబానికి లక్షల రూపాయాలు అకౌంట్‌లో పడ్డాయా అదే వైకాపా ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా అర్హతే ప్రామా ణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసి ఎలాంటీ అవినీతికి తావు లేకుండా నేరుగా మహిళాల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగు తుంది అన్నారు. ఇంత మేలు చేసే ముఖ్య మంత్రిని గతంలో ఎప్పుడైనా చూశారని ఇలాంటీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి రాబోయే ఎన్నికల్లో మీ ఆశీస్సులు కావాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజల్లో ప్రభుత్వానికి ఎంతో ఆదరణ వస్తుం దన్నారు. అడుగడుగునా ఆప్యాయత, ఆత్మీయ పలకరిం పులు జగన్ ప్రభుత్వంలో మాకు ఈ మంచి జరిగిందని ప్రజలే చెప్పుకున్న పరిస్థితి చియ్యేడు గ్రామంలో చోటు చేసుకుంది.అనంతరం గ్రామంలో గ్రామ సభ నిర్వహి ంచి ప్రజల సమస్యల ను అడగడంతో గ్రామ ప్రజలు వివిధ సమ స్యలను ఎమ్మెల్యేకు తెలపడంతో మీ సమస్యలను తప్పకుండా పరిష్కరానికి కృషి చేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, ఎంపిపి వరలక్ష్మి ఈశ్వ రయ్య,మండల కన్వీనర్ గోవిం దరెడ్డి, బండి పవన్ కుమా ర్,సర్పంచులు భాస్కర్‌రెడ్డి,సావిత్రి శ్రీనివాసులు, కృష్ణయ్య, ఎంపిటి సిలు కెపి.సోమ శేఖర్‌రెడ్డి, శారద కొండరెడ్డి, రాగే రేవతి పెద్దప్ప, సందీప్ యా దవ్, ఉప సర్పంచ్‌లు చెన్నయ్య, ఓబిలేసు, పంచాయితీ కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, విఆర్ఓ, వైకాపా నాయకులు లింగమయ్య, చిన్నవెంకటప్ప, సచివాలయ కన్వీనర్లు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వలం టర్లీ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యం...సంక్షేమం...ధ్యేయం...ఎమ్మెల్యే కాపు

ప్రజలకు పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కాపు

డి.హిరేహాళ్ నవంబరు 27 ప్రభాతవార్త

ప్రజల ఆరోగ్యం-సంక్షేమం- ధ్యేయంగా సి.ఎం. జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేసి పాలనను ముందుకు తీసుకెళ్తున్నారని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన డి.హిరే హాళ్ మండలం మురడి గ్రామంలో వైకాపా మండల కన్వీనర్ వన్నూ రుస్వామి ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వైకాపా ప్రభుత్వం ప్రజలకు లబ్ది చేకూర్చిన పథకా లు తదితర అంశాలను ఇంటింటికి వెళ్ళి వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వినూత్న ఆలోచనలతో ప్రజల ఆర్యోంగా జీవించాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య-సురక్ష పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రజల మంగిటకే వైద్యసేవలు చేరేలా చర్యలు తీసుకున్నార న్నారు. అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అమలు పరచి ఆర్థికాభివృద్ధికి సంక్షేమం అందిస్తూ రాజకీయ రంగంలో ప్రాధాన్యత కల్పిస్తూ బడుగు, బలహీన వర్గాల వారికి ప్రత్యేక హోదా కల్పించిన ఘనత జగనన్నదే నని ఆయన చెప్పారు. ప్రజల అభివృద్ధి కోసం నిష్పక్షపాతంగా ముందుకెళ్తున్న మన రాజన్న బిడ్డను మరో సారి మీ ఓటుతో దీవించి అండగా నిలువాలని గడప గడపలో ప్రజలకు విన్న వించారు.

ఈ నేపథ్యంలో అందరికీ అందుతున్నాయా అందకపోతే అం దుకు కారణాలను అధికారులను విచారించి సాంకేతిక లోపాలు తొలగించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని అర్హులందరికి పథకాలు దరిచే ర్చాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు జారీచే శారు. అభివృ ద్ధి, సంక్షేమం ఒక్క జగనన్న తోనే సాధ్యమని ప్రతి పక్షాల వారు చెప్పే మోస పూరిత మాటలు నమ్మకుండ మీ ప్రయాణం మీ రాజన్న బిడ్డతోనే సాగించాలని ఆయన గడప గడపలో ప్రజలకు తెలిపారు. ఈ కార్య క్రమంలో సర్పంచిలు గంగప్ప, మల్లికార్జున, శ్రీనివాసులురెడ్డి, వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ళ తిమ్మారెడ్డి, రాయదుర్గం మారెకెట్ యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్, విద్యా కమిటీ ఛైర్మెన్ తొండ వెంకటేశులు, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, వైకాపా నాయకులు పద్మనాభరెడ్డి, సింగాడి జగదీష్, రహంతుల్లా, హనుమంతరెడ్డి, సింగాడి మంజునాథ, శివరామరెడ్డి, పెద్ద ఆం జనేయులు, నాగరాజు, సురేష్, బొమ్మన్న, సోమన్న, బాబురెడ్డి, ఈశ్వ ర్‌రెడ్డి, చిదానంద, హనుమంతరెడ్డి, నాగయ్య, బసిరెడ్డి, శివకుమార్, ఆంజనేయులు, బీమరెడ్డి, చిత్రయ్య, ప్రకాష్‌రెడ్డి, బోయ హను మంతప్ప తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయంలో కార్తీకదీపోత్సవం

### - హాజరైన ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి, అక్క లోకేశ్వరి - కన్నులపండువగా సాగిన కార్తీకదీపోత్సవం

కార్తీకదీపోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సతీమణి వసుంధర

లేపాక్షి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, నవంబర్ 27 ప్రభాతవార్త

ప్రపంచ పర్యాటక క్షేత్రమైన లేపాక్షి వీరభద్రాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం సాయంత్రం కార్తీక దీపోత్సవాన్ని లేపాక్షి టిడిపి మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో హిందూ పురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, అక్క లోకేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నా యకులు, మహిళలు వారిక పుష్పగుచ్చాలు అందచేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం లేపాక్షి వీరభద్రాలయంలో సాయ ంత్రం దీపోత్సవ కార్య క్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ హిందూపురం నియోజకవ ర్గంలోని పలు ఆలయాల అభివృద్ధికి ధార్మిక కార్యక్రమాలకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆర్థిక సహకారం అందచేస్తున్నారన్నారు. హిందూపురం ప్రజలు నందమూరి కుటుంబాన్ని ఆదరించడం హర్షదాయకమన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి నప్పటి నుండి తమను తమ కుటుంబాన్ని ఆదరిస్తున్న హిందూపురం ప్రజల కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో నంద మూరి కుటుంబాన్ని ఆశీర్వదించాలన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శివ లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీకదీపాన్ని వెలిగించారు. ఈ కార్య క్రమంలో చంద్రశేఖర్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, మహిళా నాయకులు అరుణ, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, టిడిపి మహిళలు పాల్గొన్నారు.

## వైభవంగా వనభోజనాలు - పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి వసుంధర

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర

భోజనాలు వడ్డిస్తున్న దృశ్యం

సహపంక్తి వనభోజనం కార్యక్రమంలో కూర్చున్న వసుంధర

చిలమత్తూరు, నవంబర్ 27 ప్రభాతవార్త

హిందూపురం నియోజక వర్గం వ్యాప్తంగా ఎమ్మెల్యే బాలకృష్ణ, ఆయన సతీమణి వసుంధర ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఇం దులో భాగంగా కనుమ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయం ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివలింగం ఎదుట పండి తుల చేత వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలకు వనభోజనాలను వసుంధర వడ్డించారు. ఈ సందర్భ ంగా వసుంధర మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా వుం డాలని నిత్యం మీ ఎమ్మెల్యే బాలయ్య పరితపిస్తుంటారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంబికా లక్ష్మీనారాయణ, మున్సిపల్‌మాజీచైర్ పర్సన్ రావిళ్ల లక్ష్మి, పురం, లేపాక్షి నాయకులతో పాటు స్థానిక చిలమత్తూరు మండల నాయకులు, ఎన్‌బికె అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిసెంబర్ 15 నుండి ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రారంభం - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

లోగోను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:

వచ్చే నెల డిసెంబర్ 15వ తేది నుండి ఆడుదాం ఆంధ్ర క్రీడాపో టీలు ప్రారంభం కానున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల మస్కట్,లోగోల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ పోటీలకు సంబంధించి సోమవారం నుండి నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా గ్రామ స్థాయినుండి రాష్ట్ర స్థాయి వరకు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, డబుల్స్ అంశాలలో డిసెంబర్ 15వ తేది నుండి వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 3వ తేది వరకు పోటీలు నిర్వహిస్తా రన్నారు. ఈ పోటీల్లో పాల్గొనుటకు ఈ నెల 27వ తేది నుండి డిసెంబర్ 13వ తేది వరకు రిజిస్ట్రేషన్లు చేయడం జరుగుతుందని, జిల్లాకు చెందిన 15 సంవత్సరాలు నిండిన స్త్రీ, పురుషులు అందరూ అర్హులేనని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. రిజిస్ట్రేషన్లను మీ సమీప గ్రామ, వార్డు సచివాలయం వాలంటీర్‌ల ద్వారా నమోదు చేసుకోవాలని, లేదా 1902టోల్ ఫ్రీ నెంబర్‌కు, వెబ్‌సైట్ ద్వారా నమోదుచేసుకో వచ్చన్నారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలలో గెలుపొందిన వారికి నియో జక వర్గ స్థాయిలో రూ.35 వేలు, రూ.15వేలు, రూ.5 వేల చొప్పు న ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయని, అలాగే జిల్లా స్థాయిలో రూ.60 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రాష్ట్ర స్థాయిలో రూ.5లక్షలు, 3 లక్షలు, రూ.2 లక్షల చొప్పున బహుమతులు అందించడం జరుగుతందన్నారు. బ్యాడ్మి ంట న్‌లో నియోజకవర్గ స్థాయిలో రూ.20వేలు, రూ.10వేలు, రూ.5 వేలు, జిల్లా స్థాయిలో రూ.35వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు చొప్పున, రాష్ట్ర స్థాయిలో రూ.1 లక్షల, రూ.50 వేలు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు.

## తాడిపత్రిలో సామాజిక సాధికారిత

# బస్సుయాత్ర దృశ్యమాలిక